విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

బుధవారం 7 ఆగస్టు, 2024. 4 పేజీలు

శిశువుకు తల్లిపాలే ఉత్తమ పౌష్టికాహారం: డాక్టర్ ఉమామహేశ్వరి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:నవ జాతశిశువులకు తల్లిపాలు అమృతతుల్యమైనవని, ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ పౌష్టికాహారం తల్లిపాలేనని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డా. ఉమామహేశ్వరి అన్నారు. మంగళవారం, పొదలకూరు రోడ్డు, జేవియర్ కాలనీ,యుపిహెచ్‌సి నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, కమ్యూనిటీ పారామెడికల్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిస్ట్రిక్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డా.ఉమామహేశ్వరి మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలే ముద్దని, డబ్బాపాలు వద్దు అని తెలిపారు. తల్లిపాల విశిష్టత తెలిపేందుకు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టునెల మొదటి వారం రోజులు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారని, పిల్లలకు తల్లిపాలు ఇవ్వకుంటే భవిష్యత్తులో పలురకాల అనారోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని చెప్పారు. బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమని తెలియజేశారు. యూపీహెచ్సి.మెడికల్ ఆఫీసర్ డా.కుసుమ కిరణ్ మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు టీకా అని, పుట్టిన గంటలోపు ముర్రిపాలు అందించాలని, పాలు ఇవ్వడం ద్వారా తల్లి బిడ్డ అనుబంధాన్ని పెంచుతుందని, తల్లిపాలు బిడ్డకు ఒకే ఒక జీవనాధారంఅని,తల్లిపాలకు లేదు ఎటువంటి ప్రత్యామ్నాయమని,ప్రతి బిడ్డకు తల్లిపాలు అందేలాచేయడమే మన సంకల్పం అన్నారు.అనంతరం ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ ఏర్పాటు చేసిన తల్లి బిడ్డకు పౌష్టికాహారమునుఅందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రీనా భారతి, కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు జయలక్ష్మి,రమణి, పిహెచ్‌పి గౌరవాధ్యక్షులు అనుమల జయప్రకాష్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్బాషా, సభ్యులు శ్రీధర్ రావు, శంకర్రావు, రమేష్, ఏఎన్ఎం, జీఎన్ఎమ్, పాల్గొన్నారు.

మొక్కుబడిగా కలెక్టర్ల సమావేశం:మాజీ మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరునగరంలో డైకస్రోడ్డులోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి డా.కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను ఏఒక్కటీ కూడా నెరవేర్చడం కుదరదని కలెక్టర్లు, ఎస్పీలతో చంద్రబాబు నిర్వహించిన కాన్ఫరెన్స్ లో పరోక్షంగా సంకేతాలను ప్రజలకు ఇచ్చాడు.చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీల ఊసే లేదు. ఆదాయం పెంచేందుకు ఎటువంటి మార్గదర్శకాలు లేవు.చంద్రబాబు కలెక్టర్లతో ఏర్పాటు చేసిన కాన్ఫిరెన్స్ మొక్కుబడిగా జరిగింది.

రెడ్ బుక్ కాస్త బ్లడ్ బుక్గా మారింది..

జగన్మోహన్‌రెడ్డికి, చంద్రబాబుకు వ్యత్యాసం ఈ 2నెలల కాలంలోనే ప్రజలకు కనిపించింది. జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టో అమలుపై అధికారులతో మొదటి సమీక్ష నిర్వహిస్తే, చంద్రబాబు సొంత డబ్బా కొట్టుకునేందుకు తప్ప, పథకాల అమలుపై దిశానిర్దేశం చేయలేకపోయాడు. హత్యలు, అనైతిక కార్యక్రమాలలో టీడీపీ నేతలు ఆరితేరిపోయారు.టిడిపి ప్రభుత్వంలో ఉచిత ఇసుకలో ఉచితం అనే పదం మాయమైందిఇసుకను స్థానిక తెలుగుతమ్ముళ్లు మాయంచేస్తున్నారు14 లక్షలకోట్లుఅప్పున్నా సరే.హామీలన్నీంటిని అమలు చేస్తాననిఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చాడు. గవర్నర్ ప్రసంగం వచ్చేసరికి 10లక్షల కోట్లు అప్పు ఉన్నట్లు ప్రకటించారు. వాస్తవం లెక్కలు తేలిస్తే రాష్ట్ర అప్పు మొత్తం 7లక్షల 48 వేల కోట్లు మాత్రమే అని తేలిపోయింది. 14 లక్షల కోట్లు అప్పు ఉన్నా, ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తానన్న చంద్రబాబు కేవలం 7లక్షల 48 వేల కోట్ల అప్పుకే హామీల అమలు సాధ్యం కాదని చేతులెత్తేయడం అన్యాయం.ఎమ్మెల్యేలు చెప్పినట్టే కలెక్టర్లు వినాలని చంద్రబాబు చెప్పడం సిగ్గు చేటు.జగన్మోహన్ రెడ్డి బొమ్మ ఉందని పిల్లలకు విద్యాదీవెన కిట్లున్నా పంపిణీ చెయ్యలేదు.సంపద సృష్టిస్తానని ప్రజల సంపదను దోచుకుంటున్నాడు. రాష్ట్రంలో ప్రయివేటీకరణ దిశగా అడుగులు వేస్తున్న చంద్రబాబు. జగన్మోహన్ రెడ్డిని విమర్శించడంసొంత డబ్బా కొట్టుకోవడం చంద్రబాబుకు అలవాటుగా మారిపోయిందిస్వయాన ఎమ్మెల్యేలు గత ప్రభుత్వంలో వేసిన అభివృద్ధి శిల ఫలాకాలను కూల్చడం ఏపీలో ఇదే తొలిసారి అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదు, కూల్చిన వాటిని వారి చేతే నిర్మించే రోజులు వస్తాయి.చంద్రబాబు, తెలుగుదేశం నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టి వాటి అమలుకు కృషి చేయాలని హితవుచెప్పున్నాం.లేనిపక్షంలో ప్రజలకు అండగా నిలిచి, హామీల అమలు కోసం పోరాటం చేస్తామన్నారు.

మల్లెల సంజీవయ్య స్కూలును అభివృద్ధి చేస్తాం: కోటంరెడ్డి సంధ్య

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: మల్లెల సంజీ వయ్య ప్రభుత్వ స్కూల్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సతీమణి, మాజీ కార్పొరేటర్ సంధ్యమ్మ వెల్లడించారు. 14 వ డివిజన్‌లోని మల్లెల సంజీవయ్య హై స్కూల్‌కు వచ్చి పరిశీలించిన కోటంరెడ్డి సంధ్య తరగతి గదుల్లో విద్యార్థులతో సంభాషించారు. పాఠశాల సౌకర్యాలను గురించి విద్యార్థులను ఉపాధ్యాయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా మల్లెల సంజీవయ్య ప్రభుత్వ స్కూలును అభివృద్ధి చేస్తామని ఆమె వెల్లడించారు. విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేరని తన దృష్టికి వచ్చినట్లు ఆమె అన్నారు. గతంలో మంత్రి నారాయణ చొరవతో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని డీఈవో, ఎంఈఓల దృష్టికి తీసుకెళ్లి ఉపాధ్యాయుల కొరతను లేకుండా చూస్తామని ఆమె హామీ ఇచ్చారు. దాంతోపాటు పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, ప్రధానంగా ప్లేగ్రౌండ్ లెవలింగ్ చేయిస్తామని తెలిపారు. ప్రధాన సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు మంత్రి నారాయణ తో పాటు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి దృష్టికి తీసుకెళ్తున్నట్లు వెల్లడించారు. మల్లెల సంజీవయ్య స్కూల్ అంటే తమకెంతో ఇష్టమని ఈ స్కూల్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని సంధ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, తానే మస్తాన్, పసుపులేటి మల్లిఖార్జున, ఎస్ కె సుభాన్ భాషా, శేషయ్య నాయుడు, శ్రీనివాస రావు, జలదంకి రమేష్, నవులూరు శ్రీకృష్ణ , సుగుణమ్మ, ప్రభ, రషీద్, తిరుమలేష్, పవన్, సురేష్, కన్వీనర్లు,మహిళాకమిటీ సభ్యులు, హెడ్మాస్టర్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్నమెస్, కాస్మోటిక్

చార్జీలను విడుదల చేయాలి:ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అఖిల భారత విద్యార్థి సమాఖ్య నెల్లూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు గత ఏడు సంవత్సరాల నుండి ట్రంకు పెట్టెలు, దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు పూర్తిస్థాయిలో ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని మండిపడ్డారు. 2023 సంవత్సరం నవంబర్ నెల నుండి మెస్, కాస్మోటిక్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా విడుదల చేయకపోవడం వలన హాస్టల్ వార్డెన్విద్యార్థులకు నాణ్యమైన సరుకులతో కూడిన భోజనాన్ని అందించలేక పోతున్నారని వాపోయారు. రాష్ట్రవ్యాప్తంగాసాంఘిక సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులు చాలీచాలని వసతులతో ఇబ్బందులు పడుతున్నారని.అనేకమార్లు జిల్లాసాంఘికసంక్షేమఅధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కూడా కనీసం ఆ భవనాల వైపు కన్నెత్తి కూడా చూడలేదని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సొంత భవనాలను నిర్మించాలనిడిమాండ్ చేశారు. హాస్టల్స్ మరమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.నెల రోజుల్లో సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోతే ఛలోసచివాలయానికిపిలుపునిస్తామని హెచ్చరించారు. గత 15 రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాలను సందర్శించామని ప్రస్తుత గృహాల్లోఉన్న సమస్యలను గుర్తించామని అన్నారు. జిల్లాలో ఉన్న వసతి గృహాల సమస్యలను గతంలో అనేకసార్లు జిల్లా కలెక్టర్,సాంఘిక సంక్షేమ శాఖఅధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఎటువంటి స్పందన లేదని వాపోయారు. మెస్ చార్జీలను విడుదల చేయకపోవడం వలన హాస్టల్ వార్డెన్స్ అప్పులపాలవుతున్నారని, ఎక్కడా పూర్తిస్థాయిలో వార్డెన్స్ లేరని తక్షణమే జిల్లా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో వార్డెన్స్ ను నియమించాలని, నగరంలో ఉన్న కొన్ని హాస్టల్స్ లో పూర్తిస్థాయిలో బాత్రూమ్స్ లేవని, దీనివలన విద్యార్థులు అనేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అనంతరండిఆర్ఓ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనిపైన స్పందించిన డిఆర్ఓ అన్ని సమస్యలని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కిషోర్, నెల్లూరు నగర అధ్యక్షుడు శివం వర్మ,జిల్లానాయకులు ప్రసాద్, అబ్దుల్, అక్షయ్, వెంకటేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన ఎంఈవో



విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండలం ముస్తాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల మెయిన్, ఉర్దూ, ఎస్టీ పాఠశాలను మంగళవారం ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల బోధన నైపుణ్యాలను, సామర్థ్యాలను ఆయన పరిశీలించి తగు సూచనలు చేశారు.అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని ఆయన తనిఖీ చేసి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సాధన ద్వారా
కార్పొరేట్ జాబ్స్‌కు దారి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కఠోర సాధన కార్పొరేషన్ జాబ్స్‌కు మార్గదర్శకమని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఉద్భోధించారు. క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్(సి ఆర్ టి) ముగింపు సందర్భంగా జరిగిన సభలో విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. కష్టేఫలి నానుడిని నమ్మిన ప్రకాశం యాజమాన్యం విజయ పథానికి మూల కారణమన్నారు. హైదరాబాద్ నుండి శిక్షకులు పది రోజుల పాటు విద్యార్థులకు సిఆర్టి నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పది రోజుల శిక్షణాంశాలను రోజు ఒక గంట ప్రాక్టీస్ చేస్తే 10 లక్షల రూపాయల వేతనం ఉద్యోగం సుసాధ్య మేనని రామయ్య అభయమిచ్చారు. హైదరాబాద్ మాక్స్ శిక్షణ సంస్థ చైర్మన్ కోటిరెడ్డి మాట్లాడుతూ సచిన్ టెండుల్కర్, సానియా మీర్జా తదితర జాతీయస్థాయి క్రీడాకారులు సైతం నిత్యం గ్రౌండ్లో ప్రాక్టీస్ చేసిన విషయాలను గుర్తు చేస్తూ, విద్యార్థులు కూడా నిత్యం ప్రాక్టీస్ చేస్తే కార్పొరేట్ ఉద్యోగం సులభతరం అన్నారు. గత ఐదారు సంవత్సరాల లో ప్రకాశంలో వందలాది మంది విద్యార్థులు తమ సంస్థ శిక్షణతో టిసిఎస్, విప్రో, హెచ్.సి.ఎల్ తదితర కార్పొరేట్ ఉద్యోగాలకు ఎంపికై ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. ఉత్తమ ప్రతిభను కనపరిచిన 20 మంది విద్యార్థులకు నగదు అవార్డులను కరస్పాండెంట్ రామయ్య ద్వారా పంపిణీ చేయించారు.

10-15 లక్షల వేతనముతో ఉద్యోగాలకు ఎంపిక:- టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ హైదరాబాద్, చెన్నై, బెంగళూరు లాంటి నగరాల స్థాయిలో వివిధ కోర్సుల శిక్షణ కనీస వ్యయంతో ఇప్పిస్తున్నామన్నారు. అయితే రోజు ఒక గంట కూడా శిక్షణాంశాలపై ప్రాక్టీస్ చేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 10-15 లక్షల ప్యాకేజీ తో కూడిన ఉద్యోగాలకు కనీసం వంద మందిని ఎంపిక చేయించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. దీనికి అవసరమైన శిక్షణ ఉచితంగా ఇప్పించేందుకు కాలేజీ వ్యూహ రచన చేసిందని డాక్టర్ విజయ్ తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలపై
ఉక్కు పాదం :సిఐ

విశాలాంధ్ర-మదనపల్లె: అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతానని మదనపల్లె 1 టౌన్ నూతన సీఐ చాంద్ బాషా తెలిపారు. సీఐగా చాంద్ బాష మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయప్రవీణ్ కుమార్ నాలుగు రోజుల క్రితం సీఐల బదిలీలు, నియామక ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గతంలో ఇక్కడ సీఐగా పనిచేసిన వల్లిబాష జిల్లాలోని రాయచోటి హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేసుకోవాలని ఆదేశించి, ఆయన స్థానంలో సీఐ ప్రసాద్‌ను నియమించారు. వారం రోజుల్లోనే సీఐ ప్రసాద్‌ను బదిలీ చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు కొత్త సీఐగా చాంద్ బాషను నియమించడం విశేషం.

పంచాయతీ నిధులు మూడు కోట్లు దుర్వినియోగం
ఇద్దరు సర్పంచులు, ఇద్దరు కార్యదర్శులకు షోకాస్ నోటీసులు
: విలేకరుల సమావేశంలో ఎంపీడీవో, ఈవో వెల్లడి

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు మేజర్ పంచాయతీలో మూడు కోట్ల మేర నిధులు దుర్వినియోగమైనట్లు ఉన్నతాధికారులు విచారణలో తేటతెల్లమైందని పీలేరు ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి,ఈవో గురు మోహన్ వెల్లడించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొన్నాళ్ళుగా పంచాయతీ నిధులు దుర్వినియోగమైనట్లు వచ్చిన వివిధ కథనంసాల ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మదనపల్లి డి ఎల్ పి ఓ ఉన్నతాధికారులు పీలేరు పంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. సమగ్రమైన నివేదికను డిఎల్పిఓ,జిల్లా కలెక్టర్కు అందించడం కూడా జరిగిందని వారు వెల్లడించారు. పీలేరు రెగ్యులర్ సర్పంచ్ హబీబ్ బాషా,ఏప్రిల్ ఒకటో తేదీ 2021 నుండి మే నెల 28వ తేదీ 2022 వరకు మొదటి విడతగాను,జూలై ఒకటో తేదీ 2022 నుండి జనవరి ఒకటి 17 2024 వరకు రెండో విడత గాను ఇలా మొదటి విడత గ్రాంటు 43, 25,379 రూపాయలు, రెండో విడత గ్రాంటు 37, 48,805 వేల నిబంధనలకు విరుద్ధంగా నిధులు దుర్వినియోగం అయినట్లు తేటతెల్లమైందని విచారణలో అవి వాస్తవాలు బయటపడ్డాయని తెలిపారు తదుపరి మొదటి సర్పంచ్ లీవ్ లో ఉండగా రెండవ సర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన జీనత్ షఫీ పదో అక్టోబర్ 4వ తేదీ 2023 నుండి జనవరి 18 2024 నుండి జూన్ 15 2024 వరకు పదవి చేపట్టిన జీనత్ షఫీ హయాంలో మొదటి విడత 5,33,710, రెండో విడతలో 19,17,910 అలాగే 15వ ఆర్థిక ప్రణాళిక సంవత్సరానికి గాను కేంద్రం విడుదల చేసిన 35,09,020 రూపాయలు నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు చర్యలు తీసుకోకుండా అనుమతులు లేకుండా బిల్లులు లలో నిధులు అవకతవకతలు అయినట్లు తెలిపారు. ఇందులో పంచాయతీ ఈవోగా పనిచేసిన రెడ్డి ప్రసాద్ మరియు ఇంకో ఈవో గఫూర్ సాహెబ్ పైన కూడా షోకేస్ నోటీసులు కూడా జారీ చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా రెగ్యులర్ సర్పంచ్ అందుబాటులో లేకపోవడంతో వాట్సాప్ ద్వారా తెలిపామని వారు తెలిపారు అలాగే పంచాయతీ కార్యాలయంలో 71 మందికి అనుమతి ఉందని మిగిలిన 52 మంది ఎటువంటి అనుమతులు లేకుండా పని చేస్తున్నారని,వారికి ఎటువంటి అనుమతులు కూడా లేవని అయితే అందులో 11 మంది ఎటువంటి అనుమతులు లేకుండా కూడా పనిచేస్తున్నట్లు జీతాలు తీసుకున్నట్లు కూడా రికార్డులలో స్పష్టంగా కనిపించాయని తెలిపారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో వైసీపీ పార్టీకి చెందిన కొంతమంది పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్నట్లుగా జీతాలు తీసుకుంటున్నట్లు వారందరినీ వెనక్కి పంపించడం జరిగిందని వారి పై కూడ చర్యలు ఉంటాయని తెలిపారు.ప్రస్తుతం పంచాయతీ ఖాతాలో ఆరు లక్షలు మాత్రమే గ్రాంట్ ఉందని మిగతా సొమ్ము లేదని పంచాయతీ అనుమతులు లేకుండా పంచాయతీరాజ్ ఆదేశాలు కూడా ఇవ్వకుండా జిల్లా అధికారుల ప్రమేయం కూడా లేకుండా బిల్లులు స్వాహా చేసినట్లు వెల్లడైందని ఇందులో అక్రమ కనెక్షన్లు కులాయి కనక్షలు తీసుకున్న వారికి చట్ట ప్రకారంగా వారికి నోటీసులు జారీ చేసి దాదాపు 14 లక్షల రూపాయలు వసూల్ చేయడం జరిగిందని తెలిపారు. షాకజ్ నోటీసులు తీసుకున్న17 రోజుల లోపల సంజయషిలు ఇవ్వాలని, లేని పక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఉన్నత అధికారులు, జిల్లా కలెక్టర్ సిద్ధముగా ఉన్నారని తెలిపారు.

వైసిపి మండల నాయకుడు లీలా మోహన్
గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మం డలంలోని పెనుబర్తి స్థానికులు మం డల వైఎస్ఆర్ సిపి నాయకులు మండల వైఎ స్ఆర్ సిపి ప్రముఖులు మాజీ ఎఎం సి చెర్మన్ పాపకన్ను మధుసూదన్ రెడ్డి, రాపూరు మండ ల వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు పాప కన్ను దయాక ర్ రెడ్డి సన్నిహితుడు యువకుడు నెలురు క్రబ్ కమీటీ నెంబర్ గా పోటీ చెస్తున్న కొప్పల లీలామోహన్ రెడ్డి గుండెపోటు తో మృతి చెందారు.

కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలోనిజిల్లా అడిషనల్ డి యం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవిబాబు, ఫిజియో థెరపిస్ట్ డాక్టర్ విక్టర్ మనోహర్ ఆశాడే సమావేశానికి హాజర య్యారు. ఇందులో ఎల్సిడిసి సర్వేపై ఆరా తీసి సర్వే ప్రగతిని సస్పెక్టెడ్ కేసులను పరిశీలించారు. అలాగే కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆశా డే ఎజెండాలో భాగమైన తల్లిపాల ప్రాముఖ్యత, ఈనెల 20వ తేదీన జరిగే డి వార్మింగ్ డే, స్టాప్ డయేరియా కార్యక్రమము, ఎంఎంవివై కార్యక్రమము మొదలగు వాటిపైన రివ్యూ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఎన్. సంపత్ కుమార్, సూపర్వైజర్లు ఎస్. పుష్పరాజు,రమణమ్మ,హెల్త్ అసిస్టెంట్లు, మాధవ నాయుడు వెంకటేశ్వర్లు రక్త పరీక్ష అధికారి రమణ కుమార్ సిహెచ్ఓలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

తాహసిల్దార్‌ను కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండల తాహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శ్యామ సుందర్ రాజును రాపూరు మండల తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి, మండల టిడిపి నాయకులు బత్తిన శ్రీహరి రెడ్డి, పంగిలిఎల్లయ్య,ఏపూరు కృష్ణారెడ్డి, మండల గ్రామ తెలుగుదేశం నాయకులు తాహసిల్దార్ శ్యామ్ సుందర్ రాజును మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో పుష్పగుచ్చం అందజేసి రాపూరు మండల రెవెన్యూకు సంబంధించి పూర్తి అవగాహన వున్న మీరు రావడం తమకు అనందకరంగా వుందని రాపూరు టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి, మండల నాయకులు తాహసిల్దార్‌కు శుభాకాంక్షలు తెలియ జేసారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు :తాసిల్దార్

విశాలాంధ్ర-మనుబోలు: ప్రభుత్వ భూములు ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ సుబ్బయ్య హెచ్చరించారు. మంగళ వారం అయినా మనుబోలు మండలం కొమ్మలపూడి హైవే సమీపంలోని ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కొమ్మలపూడి రెవెన్యూ సంబంధించి 7 ఎకరాల బిట్టు, ఎనిమిది ఎకరాల బిట్ను ప్రభుత్వ భూములు ఆక్రమంలో ఉందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి సోమవారం ఆరోపించడం జరిగిందని తెలిపారు. ఈ విషయమై ఈ రెండు రెవెన్యూ స్థలాలను తాను పరిశీలించడం జరిగిందని రికార్డులు పరిశీలించి పూర్తి వివరాలను జిల్లా కలెక్టర్ కు పంపి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుధీర్, విఆర్ఓ అఖిల్ ఉన్నారు.

యుద్ధం నుండి బౌద్ధం వరకు గద్దర్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : గద్దర్ ఒక సాంస్కృతిక విప్లవం.. పాటను ఆయుధంగా మార్చిన ప్రజా గాయకుడు.. ప్రజల గొంతుకలో తాను ఒక గొంతుకై... తన పాటతో ప్రజల మనసును మెప్పించగలిగే ప్రజా గాయకుడు 1949 తెలంగాణ మెదక్ జిల్లాలో లక్ష్మమ్మ. శేషయ్య దంపతులకు.. గుమ్మడి విఠల రావుగా జన్మించిన గద్దర్ పుట్టినప్పటినుంచి నేటి వరకు అంటే 75 సంవత్సరాలు తన గొంతు ప్రజల కోసం పాడింది ఆడింది ఇప్పుడు అలసిపోయి మూగబోయిన రోజుగా మిగిలింది.. కొన్ని కొన్ని సినిమా రంగాల్లో అద్భుతమైనటువంటి పాటలు పాడారు.. కారంచేడు లోని దళిత పులులమ్మ అనే పాటతో ఒక రాష్ట్రాన్ని కదిలించి ఆ పాట ద్వారా ప్రజలలో చైతన్యం కలిగించాడు. ఎన్కౌంటర్లో చనిపోయిన మృతదేహాలను వాళ్ళ కుటుంబాలు అప్పగించాలని డిమాండ్ తీసుకువచ్చి ప్రభుత్వంతో పోరాడి ఆ కోరికను నెరవేర్చారు... ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంఘాలకి కొన్ని నిషేధాలు ఉండేవి ఆ నిషేధాలు ఎన్టీఆర్ తో మాట్లాడి ఎత్తివేశారు.. ప్రభుత్వానికి ప్రజలకి మధ్య శాంతి యుతంగా వ్యవహరించాడు. గొప్ప అంబేద్కరిస్ట్‌గా ఒక బుద్ధిష్టుగా శాంతి యుతంగా మరణించడం చాలా బాధాకరం.. ఆయన లేకపోవడం వలన ఈరోజు సమాజంలో చాలా లోటు కనిపిస్తుంది.. ఆయన ఒక అంబేద్కరిస్ట్ గా..ఒక బుద్ధిష్టుగా ఆయన ఆశయాలను.. మా రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కరిస్ట్) కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి ఎండ్లూరి. బాలు కొనియాడారు..

అమ్మపాలు అమృతంతో సమానం: సిడిపిఓ

విశాలాంధ్ర-మనుబోలు: తల్లిపాలు శిశువుకు అమృతం లాంటివి శిశువు పుట్టిన గంటలోపే తల్లి రొమ్ము అందించి ముర్రుపాలు తప్పనిసరిగా పట్టించాలని వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి తెలిపారు. ఆగస్టు ఒకటి నుండి నుంచి 7 వరకు జరుగు తల్లి పాల వారోత్సవాల భాగంగా మనుబోలు మండల పరిధిలోని బద్దెవోలు గ్రామ(2) అంగన్వాడి కేంద్రం నందు మంగళవారం తల్లులకు, గర్భవతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ విజయలక్ష్మి గ్రామంలోని బాలింతలను సమావేశపరిచి తల్లిపాల ప్రాముఖ్యన్ని వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలు తాగే శిశువులకు తల్లిపాలు నుంచి తగినంత నీరు లభిస్తుంది. శిశువు తల్లి పాలు ఇచ్చేటప్పుడు సరైన రీతిలో ఇవ్వాలి. ఉద్యోగస్తులు అయితే శిశువుకి కనీసం నాలుగు గంటలకు ఒకసారి పాలు ఇవ్వాలి. మీ బిడ్డకు మీరు ఎంత ఎక్కువ చనుబాలు ఇస్తే అంత ఎక్కువగా పాలు ఉత్పత్తి అవుతాయి.చనుబాలు ఇవ్వడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరిగి ,అంటూ వ్యాధులు అతిసారం, శ్వాసకు సంబంధించిన వ్యాధులు మూత్ర నాళం మరియు అంటూ వ్యాధుల భారి నుండి పెద్ద రక్షణ కలుగుతుంది. ముర్రుపాలు అమృతం లాంటివి, వీటి ద్వారా బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. కార్యక్రమంలో మనుబోలు సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్. రమణమ్మ ,హర్షవీణ, హెల్పర్ కళ్యాణి, అంగన్వాడి వర్కర్లు: రాధా, సంపూర్ణ, దొరసానమ్మ ,ఉమా, సుబ్బమ్మ ,గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

అరోగ్య కేంద్రంలో ఆశడే సందర్భగా వైద్యసిబ్బందితో సమావేశం

విశాలాంధ్ర-రాపూరు: మండలంలోని వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ డే సందర్భంగా ఆశ కార్యకర్తలు మరియు వైద్య సిబ్బందితో రివ్యూ సమావేశంలో అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి (లెప్రోసి, టీబీ,ఎయిడ్స్)ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య కార్య క్రమాలు అన్నీ కూడా రివ్యూ చేయ డం జరిగింది. ముఖ్యంగా, లెప్రోసి సర్వే, అడల్ట్ బిసిజి వాక్సినేషన్, జాతీయ కీటక జనిత వ్యాధులని వారణ కార్యక్రమం, ఎంసిహెచ్ సర్వీసెస్ మొదలగు అన్నీకార్యక్రమాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. అలాగే తానంచర్ల గ్రామం సందర్శించి లెప్రోసి సర్వే మరియు అడల్ట్ బిసిజి వాక్సినేషన్ గురించి ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఖాదర్ వలి, వేపినాపి వైద్యాధికారులు ప్రమీలా రాజ కుమారి, సూర్య ధర్మేంద్ర, డిపి ఎంఒ మోహన్ రావు,సూపర్వైజర్ లింగ మూర్తి, సిబ్బంది, ఎఎన్ఎంలు,ఎంఎల్ హెచ్పిఎంలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైల్వే ఆసుపత్రిలో ఉచిత మెగా వైద్యశిబిరం

విశాలాంధ్ర-బిట్రగుంట: కిమ్స్ ఆసుపత్రి ఒంగోలు మరియు రైల్వే వైద్యశాల బిట్రగుంట వారి ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్, రమణ రావుల సౌజన్యంతో మంగళవారం బిట్రగుంట రైల్వే వైద్యశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. శిబిరంలో పదవీ విరమణ చెందిన మరియు సర్వీసులో ఉన్న 162 మంది రైల్వే ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్డియాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, ఆస్తమాలజీ, జనరల్ మెడిసిన్ రంగాలలో నిష్ణాతులైన వైద్యులు రక్త పరీక్షలు, ఈసీజీ, కంటిపరీక్షలు, నిర్వహించినట్లునిర్వాహకులు తెలిపారు. పై వైద్యశిబిరంలో ప్రముఖవైద్యులు డాక్టర్ కపిల్ కార్తికేయ రెడ్డి, ఐవి రెడ్డి, అశోక్ కుమార్, సుజని, హైందవి, డాక్టర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - మనుబోలు:మనుబోలు మనుబోలు టిడిపి నాయకులు మంగళవారం తహశీల్దార్‌ను కలిసి బొకే శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పలు గ్రామ రెవెన్యూ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాలరామిరెడ్డి కలికి రమేష్ రెడ్డి సుధీర్ రెడ్డి, రాజగౌడ్, అంకయ్య గౌడ్, రాయపాటి కిరణ్ హరి ,పచ్చిపాల శేఖర్ రెడ్డి, ఎం రమణ రెడ్డి, పుట్ట మస్తాన్, సురేష్, సునీల్, గిరి, వినోద్, సతీష్ తదితర టిడిపి యువత నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్‌సిసి కేడేట్లచే హీరోషిమా దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్సిసి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ మరియు కమాండింగ్ ఆఫీసర్ గణేష్ గొదంగావే ఆదేశాల మేరకు హీరోషిమా దినోత్సవాన్ని ఎన్ సిసి సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు ఆధ్వర్యంలో కే ఎన్ ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల నందు నిర్వహించారు. ఈసందర్భంగా గుండాల నరేంద్రబాబు మాట్లాడుతూ రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా దేశం జపాన్ దేశం లోని ప్రసిద్ధ నగరాలైన హీరోషిమా నగరంపై ఆగస్ట్ ఆరున నాగసాకి నగరంపై ఆగస్ట్ తొమ్మిదో తేది 1945 వసంవత్సరంలో న్యూక్లియం అణుబాంబులను ప్రయోగించిందని ఈ అణు బాంబుల ప్రయోగం వలన జపాన్ దేశం సర్వ నాశనం అయ్యిందని ఈ యుద్ధంలో జపాన్ పౌరులు ఒక లక్షా ఇరవై తొమ్మిది వేలమంది మరణించారని కొన్ని లక్షల మంది అంగవికలురైనారని యుద్ధల వలన ప్రాణ నష్టం ఆస్తి నష్టం సంభవిస్తుందని భారత దేశం ఎల్లప్పుడూ శాంతినే కోరుకుంటుందని యుద్ధం వద్దు ప్రపంచ శాంతి ముద్దు, అణు ఆయుధాలు వద్దు అన్న వస్త్రాలు ముద్దు అని ప్రపంచ దేశాల నడుమ స్నేహ సంబంధాలు నెలకొనాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. తొలుత ఈ అణు బాంబుల దాడిలో అమరులైన జపాన్ పౌరులకు ఎన్ సి సి కేడేట్లు కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్సిసి క్యాడేట్లలో దేశభక్తి, క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, సేవా భావం, సహకార గుణం, స్నేహ భావం,త్యాగనిరతి, పోరాట పటిమ,నాయకత్వ లక్షణాలు బాల్యం నుంచే పెంపొందింప జేసే ఉద్దేశంతో పలు కార్యక్రమాల్లో వారిని భాగస్వాములనుచేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో భక్తవత్సల నగర్ కెఎన్ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.

సిఐని కలిసిన బిజెపి మండల నాయకులు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చెపట్టిన విజయ కృష్ణను మంగళవారం రాపూరు సర్కిల్ కార్యాలయంలో రాపూరు మండల భారతీయ జనతా పార్టీ మండల నాయకులు మండల బిజెపి అధ్యక్షులు దూడల పెంచలయ్య, ప్రదానం కార్యదర్శి తిక్కమనేని వెంకట రత్నం, జిల్లా కార్యవర్గ సభ్యులు జయసింహ, ప్రతీప్ రెడ్డి, యానాది రెడ్డి, కృపావతి, బిజెపి మం డల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజెసి శుభాకాంక్షలు తెలియజేసారు.

నూతన తహసీల్దార్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల తహశీల్దారుగా జె.స్వప్న మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జె స్వప్న స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే విషయంలో సత్వరం స్పందిస్తామని తెలియజేసారు. మండలంలోని చదువుకునే విద్యార్థులకు ధ్రువపత్రాలతో పాటు రైతుల భూ సమస్యలను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని తహసీల్దార్ స్వప్న స్పష్టం చేశారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి దుర్మరణం

విశాలాంధ్ర- సీతారామ పురం: విద్యుత్ షాక్‌తో ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన సీతారాంపురం చోటు చేసుకున్నది. సీతారాం పురం మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన చెన్నకేశవులు కరెంట్ పనులు చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటూ సీతారాంపురం తోటకాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా కాపురం ఉంటున్నాడు. సీతారామ పురం బెస్త కాలనీలో ఓ గృహానికి విద్యుత్తు మరమ్మతులు చేసే దానికి వెళ్ళినాడు ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర విద్యుత్‌షాక్‌కు గురై పడిపోయినాడు గమనించిన కాలనీవాసులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు వెళ్లేటప్పటికీ అక్కడే కింద పడిపోయి ఉన్నాడు. వెంటనే 108కి సమాచారం ఇచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపే చెన్నకేశవులు మృతి చెందినట్లు ఆస్పత్రిలో సిబ్బంది తెలిపారు. ఈయనకి భార్య ఇంటర్మీడియట్ చదివే కుమార్తె, కుమారుడు కూడా ఉన్నారు. చెన్నకేశవులు దుర్మరణం చెందిన వార్త సీతారాంపురంలో అందరికీ తెలియడంతో మంచి వ్యక్తి దుర్మరణం చెందినాడని ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టారు.

రామతీర్థం జలాశయం కరకట్టకు జంగిల్ క్లియరెన్స్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: రామతీర్థం జలాశయం కరకట్టపై జంగిల్ క్లియరెన్స్ నిర్వహించిన పురపాలక సంఘం. కందుకూరు పట్టణంలో వేలాదిమందికి దాహార్తి తీరుస్తున్న రామతీర్థం జలాశయంపై తామర తంపరగా విస్తరించిన పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో మంగళవారం జంగిల్ క్లియరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి దిశ నిర్దేశం చేసిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. స్వచ్ఛమైన, సురక్షితమైన త్రాగునీరు అందించడమే ఏకైక లక్ష్యంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఉన్నారని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్సికాలనీ వాసులకు
తాగు నీరు అందించండి:సిపిఎం

విశాలాంధ్ర -అనంతసాగరం : అనంతసాగరం మండలంలోని మంచాలపల్లి గ్రామం యస్సి కాలని వాసులకు వారంరోజుల నుండి పంచాయితీ నీరు రాకపోవడంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మండల సిపిఎంపార్టీ కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ వారం రోజుల నుండి పంచాయితీ నీళ్ళు రాకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మంచి నీళ్ళు కొనుక్కొని తాగవలసిన పరిస్థితి నెలకొందని, చేతి పంపు ఉన్నా మరమ్మత్తులకు లోనై నిరుపయోగంగా ఉండడంతో కనీసం వాడుకోవడానికి కూడా నీళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు .కావున పంచాయితీ అధికారులు మరియు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ స్పందించి మంచినీటి సమస్యను పరిష్కరించాలన్నారు లేనిపక్షంలో అనంతసాగరం ఎంపీడీవో ఆఫీస్ వద్ద మంచాల పల్లి యస్సి కాలని ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంచాలపల్లి సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి కమతం వెంకటేశ్వర్లు,కాకి రవి,భూమన శంకరయ్య మరియు యస్సి కాలని మహిళలు పాల్గొన్నారు.

రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్ఏ

విశాలాంధ్ర-రాపూరు: అనారోగ్యంతో మృతి చెందిన మహా టివి రిపోర్టర్ బెన్ని (38) 40 రోజుల కు జరిగే కర్మ క్రియలకు విచ్చేసి బెన్ని కుటుం బాన్ని వేంకటగిరి నియేజక వర్గ శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పరామర్శించారు. అనంతరం 10 వేల రూపా యలు అర్థిక సహయం కుటుంబ సభ్యుల కు అందజేసారు. బెన్ని జర్నలిస్టు గానే కాకుండా పార్టీ సానుభూతి పౌరుడుగా వుండే వాడిని పార్టీ తరుపున అండగా వుంటామని కుటుంబ సభ్యలకు ఎమ్మెల్యే భరోసా కల్పించారు. వీరితో పాటు రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి, తిరుపతి పార్లమెంట్ టిడిపి జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ ముక్తార్, పట్టణ అద్యక్షులు ఏదోటి కోటీశ్వరనాయుడు మండల నాయకులు నల్లవడ్ల వేంటరమణా రెడ్డి,మూరం రెడ్డి మధుసూదన్ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ కృష్ణ,టిడి పి రాష్ట్ర ఎస్ సి సెల్ కార్య నిర్వహక కార్యదర్శి పచ్చి గళ్ళ రత్నం,స్వీట్ చాంద్ బాషా,బత్తిన శ్రీహరి రెడ్డి, మండల టిడిపి మహిళాధ్యక్షురాలు రమణమ్మ, సయ్యద్ఆరీఫ్,సయ్యు ద్ షఫీ,సంకలపాపయ్య,కన్నయ్య, పంగిలి ఎల్లయ్య మండల నాయకులు పాల్గొన్నారు.

ముర్రు పాలు బిడ్డకు శ్రేష్టం

విశాలాంధ్ర-ముత్తుకూరు: పుట్టిన వెంటనే బిడ్డకు అరగంటలోపు తల్లి నుండి ముర్రుపాలు తాగించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఐసిడిఎస్ ముత్తుకూరు సెక్టార్ సూపర్వైజర్ అమ్మనమ్మ , పెడతాపోలు రు సెక్టర్ సూపర్వైజర్ మంజులమ్మ లు తెలిపారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ముత్తుకూరు లోని ఆధార ప్రభాకర్ రెడ్డి కాలనీ, గొల్ల వీధి గిరిజన కాలనీ అంగనవాడి కేంద్రాల్లో జరిగింది. అలాగే పొట్టెంపాడు అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ నమ్మ మాట్లాడుతూ ముర్రు పాలు బిడ్డకు తాగించడం వల్ల ఆ బిడ్డ జీవితకాలమంతా ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందని ఆమె తల్లులకు వివరించారు. మురుపాలలో ఉన్నటువంటి పోషక విలువలను కూడా ఆమె వారికి తెలియజేశారు. అలాగే పొట్టిపాడు అంగన్వాడి కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ మంజులము మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు తప్పనిసరిగా ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లుల్లో రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుందని ఆమె తెలిపారు. అలాగే పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా ఆరు నెలల పాటు తల్లి నుండి ఆహారం పాలతోనే ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అనంతరం ఆరు నెలలు దాటాక పాలతో పాటు ఇతర పౌష్టికాహారాన్ని కూడా బిడ్డకు పెట్టాల్సి ఉంటుందని ఆమె సూచించారు. ముత్తుకూరు లో జరిగిన కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు విజయ కుమారి, ఆదిలక్ష్మి, లక్ష్మి తల్లులు బాలింతలు పాల్గొన్నారు. అలాగే పుట్టిన పాడులో జరిగిన కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు కౌసల్య, మాధవి, ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి, సుమతి, వందనమ్మ, ఆశ వర్కర్ యశోదమ్మ, హెల్పర్ శు భ రత్నములు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదు: సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: రైతులను మోసం చేసి ధాన్యాన్ని దొంగిలించిన వారిమీద చర్యలు తీసుకునిరైతులకు న్యాయం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి అరిగెల శాయి అన్నారు. మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్ నుంచి నష్టపోయిన రైతులుతో భారీ ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి అరిగెల శాయి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో దాదాపు 434 మంది రైతులు, 2200పుట్లు వరిధాన్యం దాదాపు నాలుగు కోట్ల66లక్షల72 వేల రూపాయల విలువ చేసే వరి ధాన్యం శ్రీ సాయిబాబా రైస్ మిల్ యజమాని శ్రీరామ్ శేఖర్ బాబు కు అమ్మడం జరిగింది. అయితే శ్రీరామ్ శేఖర్ బాబు వద్ద నుంచి మరి కొంతమంది రైతుల ధాన్యాన్ని దొంగిలించి,వారి వ్యక్తిగత మిల్లులో భద్రపరుచుకోవడం జరిగింది.దీనిమీదరైతులు శ్రీరాంశేఖర్ బాబును నిలదీయగా తన వద్ద నుంచి మీ ధాన్యాన్ని అమరా విక్రం,పిఆర్ సుధాకర్, శ్రీధర్,రాజశేఖర్,శివఅను వ్యక్తులు దొంగిలించి భద్రపరుచు కోవడం జరిగిందని అతను చెప్పడం జరిగింది. దీనిమీద రైతులు పలుమార్లు,జిల్లా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులను, పౌర సరఫరాలశాఖ అధికారులను,మంత్రులను కలసి వారుగోడు విన్నపించుకున్నా పట్టించుకున్న నాథుడు లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. రైతుల ధాన్యాన్ని దొంగిలించిన వారిరైస్ మిల్లులలో ఇప్పటికి కూడా ధాన్యం నిల్వ ఉన్నది, తమరు వెంటనే స్పందించి తక్షణమే రైతుల ధాన్యాన్ని నిల్వ ఉంచి ఉన్న గోడౌన్లను సీజ్ చేయాలన్నారు. శేఖర్ బాబు నుంచి ధాన్యాన్ని బలవంతంగా అపహరించిన వారి మీద దొంగతనం కేసులు నమోదు చేయాల న్నారు. నెలలతరబడి ఎండ వాన చూడకుండా కష్టపడి పండించిన పంటను ఈ విధంగా రైస్ మిల్లర్లు దోచుకుంటుంటే, మేమేం చేయగలం అని చేతులెత్తేసిన అధికారుల పనితీరు హాస్యాస్పదం అన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు కూడా రైతులకు న్యాయం చేయాలని ఉద్దేశంలేకుండా, ఎంతసేపటికి ధాన్యాన్ని దొంగిలించిన ఆ నలుగురిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాబట్టి తమరు తమకున్న అధికారాన్ని ఉపయోగించి రైతులకు న్యాయంచేసి, వారి కుటుంబాలను ఆదుకోవాలని సిపిఐ డిమాండ్చే స్తుందని అరిగెలసాయి అన్నారు. అనంతరం మెమోరాండం ఇవ్వడానికి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిగా రైతులను లోపలకి పోలీసులు అనుమతించకపోగా సిపిఐ నాయకులు కలెక్టర్ కార్యాలయం లోపల బైటాయించడంతో డిఆర్ఓ లవన్న వచ్చి సిపిఐ నాయకులతో చర్చించి, ధాన్యాన్ని దొంగిలించిన మిలర్ల మీద కేసులు నమోదు చేయించి, కలెక్టర్తో మాట్లాడి దాన్యం నిల్వ ఉన్న గోడౌన్ లను సీజ్ చేయిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వాటంబేటి నాగేంద్ర, పి.లీల మోహన్, స్టాలిన్, వనజ, రైతులు వెంకటేష్ కుమార్, నరసింహ, చరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల, పాలకుల నిర్లక్ష్యం

జెన్కో బూడిద చెరువు తెగడం రైతులకు శాపం

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఏపీ జెన్కో అధికారుల పర్యవేక్షణ లోపం బూడిద చెరువు చుట్టుపక్కల రైతుల పాలిట శాపంగా మారిందని దీనిపై తక్షణం జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుని సమగ్ర విచారణ జరిపించి, రైతులకు న్యాయం జరిగేలా చేయాలని సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిల్లా అధ్యక్షులు షేక్ షానవాజ్, గంగ పట్ల రమణయ్య లు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఏపీ . జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ మండల పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు బూడిద చెరువు నిర్మాణంలోని అనేక లోపల కనిపిస్తున్నాయని, నిర్మాణ సమయంలో అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుని ఉంటే నేడు రైతుల భూములు బూడిదమయం అయ్యే పరిస్థితి కాదన్నారు. బూడిద చెరుకు అనుబంధం బండ్ ఏర్పాటు చేసేందుకు రెండు నెలల కిందటే టెండర్ పూర్తి అయిన నేటికీ కాంట్రాక్టర్ దాని పనులు చేపట్టకపోవడం విచారకరమన్నారు. బూడిద చెరువు లెవెలింగ్ బూడిద పై స్థాయికి చేరుకున్నదాకా అధికారులు చూస్తూ ఉండడం వారి నిర్లక్ష్య ధోరణి బయటపెడుతోందని వారు తెలిపారు. గతంలో ఈ బూడిద చెరువు ఎత్తు పెంచే క్రమంలో నాణ్యతలేని మట్టితో ఈ బండ్ నిర్మించడం వల్ల సిపిఐ అధికం కావడం వల్ల ఇది జరిగి ఉంటుందని వారు తెలిపారు. అలాగే సపోర్టింగ్ బండ్ కాంట్రాక్టు పనులను చేతికించుకున్న కాంట్రాక్టర్ త్వరితగతిన పనులు చేయకపోవడం కూడా ఎందుకు కారణమన్నారు. అధికారులు బూడిద మేట వేసిన రైతులను తక్షణం ఆదుకోవాలని, బూడిద మేట వేసిన పంట పొలాలు సుమారుగా 5 ఏళ్ల వరకు పంటలు పండే పరిస్థితి లేదని, బూడిదైనా తొలగించేందుకై ఎకరాకు సుమారు లక్ష రూపాయలు రైతులకు చెల్లించాలని, అలాగే ఎకరాకు పంట నష్టం కింద ప్రతి ఏడాది ఐదేళ్లపాటు ఏడాదికి 25 వేల రూపాయలు పంపుతున్న చెల్లించాలని డిమాండ్ చేశారు. సుమారు 150 ఎకరాలు మేర రైతులకు నష్టం వాటిల్లినట్టు వారు తెలిపారు. అలాగే రైతులకు సంపూర్ణ న్యాయం జరగాలంటే జిల్లా కలెక్టర్, జెన్కో అధికారులు కలిసి పంట పొలాలను పరిశీలించాలని వారు కోరారు. అలాగే అధికార, ప్రతిపక్ష నాయకులు ఈ బూడిద చెరువు నిర్మాణం పనులలో అవకతవకలు ఒకరి పాలనలో జరిగాయని ఒకరు, వాళ్ల పాలనలోనే జరిగాయని మరొకరు ఒకరిపై ఒకరు వాదనలు వేసుకోకుండా తక్షణం అఖిలపక్షం ఏర్పాటు చేసి ఆగిరిపక్షంతో సమగ్రంగా విచారణ జరిపించి రైతులకు న్యాయం జరిగేలా పనిచేయాలని వారు కోరారు. టెండర్ చేంజ్ ఎక్కించుకున్న పనులు చేయని కాంట్రాక్టర్ పైన కూడా చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. అలాగే ఈ బూడిద చెరువు కార ణంగా భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి సంఘ టనలు జరగకుండా బూడిద చెరువు చుట్టూ పటిష్టమైన కాంక్రీట్ వాల్ ఏర్పాటు చేయా లని వారు కోరారు. బూడిద చెరువు తెగి మూడు రోజులు పూర్తయిన నేటికీ అధికా రులు వచ్చి సర్వే చేయకపోవడం అలాగే తెగిపోయిన కట్టవద్ద పటిష్టమైన నిర్మాణం చేయించాలని వారు డిమాండ్ చేశారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో నెల్లూరు జిల్లాలో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు రూరల్, కావలి, కావలి రూరల్, ఆత్మకూరు, ఎ.ఎస్.పేట, కలువాయి,
సైదాపురం, పొదలకూరు, టి.పి.గూడూరు, వెంకటాచలం, ఇందుకూరుపేట,
చేజర్ల, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, అల్లూరు, దుత్తలూరు.
వింజమూరు, కొడవలూరు, దగదర్తి
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 8074872332